వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శనివారం, జనవరి 31, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భార్య అందంగా ఉందనే ఆయనకు మంత్రి పదవి: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష హోదాను మరచి ఒక మహిళ పట్ల ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఇంటీరియర్ సెక్రటరీగా డగ్ బర్గమ్ (69)ను ట్రంప్ నియమించారు. అయితే ఈ నియామకంపై ఆయన మాట్లాడుతూ బర్గమ్ భార్య అందంగా ఉందని, అందుకే ఆయనకీ పదవిని కట్టబెట్టినట్టు తెలిపారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో బర్గమ్, ఆయన భార్య అక్కడే ఉన్నారు. 'బర్గమ్, అతని భార్య క్యాథరిన్ గుర్రపు స్వారీ వీడియోను చూశా. అందులో ఆమె చాలా ఆకర్షణీయంగా కన్పించారు. ముఖ్యంగా ఆ కారణంతోనే డగ్‌కు ఆ పదవి ఇచ్చా' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.



# భారత్‌ఈయూ డీల్‌తో పాకిస్థాన్‌కు వణుకు

- యూరోపియన్ మార్కెట్ కోల్పోయే భయంతో పాక్ వ్యాపారులు
- వస్త్ర ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు
- 'GSPG' హోదాపై పాక్‌లో ఆందోళనలు
- భారత్‌ను ఆర్థిక యుద్ధం ప్రారంభించిందని విమర్శలు
- ఈయూతో సంప్రదింపులు జరుపుతున్న పాక్ ప్రభుత్వం

ఆర్థిక సంక్షోభంతో ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉన్న పాకిస్థాన్‌కు భారత్ కుదుర్చుకున్న తాజా అంతర్జాతీయ ఒప్పందం కొత్త భయాలను కలిగిస్తోంది. యూరోపియన్ యూనియన్‌తో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీూ) దాయాది దేశ ఆర్థిక ప్రయోజనాలకు గట్టి దెబ్బగా మారుతుందని పాక్ పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా తమ ఎగుమతులకు కీలకమైన యూరోపియన్ మార్కెట్‌ను



2లో

## తెలంగాణ నీళ్లపై ఢిల్లీ ద్రోహం

- చంద్రబాబు స్క్రిప్ట్, రేవంత్ అమలు: హరీశ్ రావు
- సీడబ్ల్యుసీ మీటింగ్ పేరుతో ఏపీకి నీటి బదిలీ కుట్ర
- నల్లమల సాగర్ పేరిట 200 టీఎంసీల లూటీ ప్రయత్నం
- తెలంగాణ శత్రువునే అధికారిక ప్రతినిధిగా పంపిన కాంగ్రెస్
- డీపీఆర్‌లపై కేంద్రంరాష్ట్రం గుట్టు మౌనం
- జలహక్కుల కోసం బీఆర్ఎస్ వీధి పోరాట హెచ్చరిక

# అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా

- గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం
- 'ఐగాట్ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో ఏపీ సరికొత్త రికార్డు
- కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత
- ప్రభుత్వ ఉద్యోగుల నిబద్ధతను కొనియాడిన సీఎం చంద్రబాబు
- నైపుణ్యం గల పరిపాలన కోసమే ఈ కార్యక్రమమని వెల్లడి
- ఈ ఘనతలో ఏపీఎస్‌డీపీఎస్ పాత్రను అభినందించిన సీఎం



ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి–జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో



2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు మరోసారి సిట్ నోటీసు

- నందినగర్ నివాసంలోనే విచారణకు ఆదేశం
- 160 సీఆర్పీసీ కింద రెండో విడత నోటీసులు
- ఎర్రవల్లి విచారణ అభ్యర్థన తిరస్కరణ
- ఇంటి గేటుకు నోటీసులు అంటించిన సిట్ అధికారులు
- కేసు రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశం




2లో

ఫ్రిబవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

## 14న బడ్జెట్!

- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు

హార్వర్డ్ కెనడీ స్కూల్ నుంచి

# సీఎం రేవంత్ రెడ్డికి సర్టిఫికెట్

- 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' కోర్సు పూర్తి
- ఈ నెల 2530 వరకు జరిగిన ప్రత్యేక శిక్షణ తరగతులు
- 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది పాల్గొన్న కార్యక్రమం
- ప్రతికూల వాతావరణంలోనూ కోర్సు పూర్తి చేసిన సీఎం
- సర్టిఫికెట్ విషయాన్ని ఎక్స్‌లో వెల్లడించిన రేవంత్ రెడ్డి




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన కెనడీ స్కూల్ నుంచి ప్రతిష్టాత్మక సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించిన 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ' అనే ప్రత్యేక కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఆయనకు ఈ సర్టిఫికెట్‌ను అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు రూపొందించిన ఈ కోర్సుకు హాజరుకావడం రాష్ట్రానికి గర్వకారణమని

2లో

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

- పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్న పవన్
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు
- వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ



2లో

# తెలంగాణ నీళ్లపై ఢిల్లీ ద్రోహం

తెలంగాణ: ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు జరుగుతున్న జలద్రోహానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన కారణమని బీఆర్ఎస్ మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించి శుక్రవారం న్యూఢిల్లీలో సీడబ్ల్యూసీ చైర్మన్ అధ్యక్షతన జరుగుతున్న సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణకు నీటి హక్కుల్లో తీరని అన్యాయం జరిగిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ మరోసారి చారిత్రక జలద్రోహానికి తెరలేపుతోందని మండిపడ్డారు. ఈ రోజు ఢిల్లీలో జరుగుతున్న ఇరిగేషన్ మీటింగ్ తెలంగాణ నీటి హక్కులకు మరణ శాసనం రాయబోతున్నదని తీవ్రంగా హెచ్చరించారు. జలద్రోహం విషయంలో కత్తి చంద్రబాబుదైతే, పొడిచేది రేవంత్ రెడ్డి అని విమర్శించిన హరీశ్ రావు, ఇది యాదృచ్ఛికం కాదని, పథకం ప్రకారమే జరుగుతున్న కుట్ర అని ఆరోపించారు. మొదటి నుంచే నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో రేవంత్ రెడ్డి ఏపీ ప్రభుత్వానికి సహకరిస్తున్నాడని, పేరు మార్చినా ప్రాజెక్టు మారలేదని, ఏపీ జలదోపిడి మాత్రం ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాళోజీ ముందే చెప్పినట్టుగా తెలంగాణ సొంత ప్రాంతాన్ని వాడే తెలంగాణకే ద్రోహం జరుగుతోందని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టులను అడుగడుగునా వ్యతిరేకించిన ఆదిత్యనాథ్ దాస్‌ను ఈ కీలక సమావేశానికి పంపడం అంటే తెలంగాణ ద్రోహాన్ని అధికారికంగా ముద్ర వేయడమేనని హరీశ్ రావు మండిపడ్డారు. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ కూడా దొరకలేదా? అని ప్రశ్నించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు, పోను అంటూనే మీటింగ్‌లకు వెళ్లడం వెనుక అసలు ఉద్దేశం ఏంటని నిలదీశారు. తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పగించడమే మీ చర్చల లక్ష్యమా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు జరుగుతున్న ఢిల్లీ సమావేశం పూర్తిగా ఏపీ ఒత్తిడితోనే జరుగుతోందని హరీశ్ రావు ఆరోపించారు. పేరుకు జలవివాదాల మీటింగ్ అయినా, అసలు ఎజెండా మాత్రం నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టే అని స్పష్టం చేశారు. మన 200 టీఎంసీల నీటిని ఏపీకి తరలించేందుకు కేంద్రం, ఏపీ, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి చేస్తున్న కుట్ర ఇది అని వ్యాఖ్యానించారు. గతంలో కేంద్ర జల్ శక్తి శాఖ సమావేశాల్లో కూడా ఏపీ ఇదే ప్రాజెక్టును ముందుకు తెచ్చిందని, ఇప్పుడు కూడా అదే స్క్రిప్టును కొనసాగిస్తున్నారని విమర్శించారు. డిసెంబర్ 30న తాను రాసిన లేఖకు తెల్లారి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిందని గుర్తు చేసిన హరీశ్ రావు, నల్లమల సాగర్‌కు సంబంధించిన డీపీఆర్‌ను వెంటనే ఆపాలని, కేంద్ర అనుమతుల ప్రక్రియను నిలిపివేయాలని రెండు కండీషన్లు పెట్టామని తెలిపారు. అలాగే ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్టు ఆపినట్టు ఏపీ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశామని చెప్పారు. ఈ రెండు అంశాలపై కేంద్రం హామీ ఇచ్చిందా? ఏపీ హామీ ఇచ్చిందా? అని ప్రశ్నించారు. వాటిపై స్పష్టత లేకుండానే ఈ రోజు మీటింగ్‌కు వెళ్లడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని నిలదీశారు. గతంలో 9వ గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశంలో ఆదిత్యనాథ్ దాస్ కాళేశ్వరం, గోదావరి, సీతారామ లిఫ్ట్, తుపాకులగూడెం, మిషన్ భగీరథ, చనాక కొరటా, రామప్ప డైవర్షన్ లాంటి ప్రాజెక్టులన్నింటినీ అక్రమమని చెప్పి నిలిపివేయాలని కోరిన విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు తెలంగాణ తరఫున ప్రతినిధిగా పంపడం అంటే తెలంగాణను ఏపీకి తాకట్టు పెట్టడమేనని విమర్శించారు. కేసీఆర్ పోరాటంతోనే గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్ర అనుమతులు వచ్చాయని, 10 డీపీఆర్‌లు పంపి 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఒక్క డీపీఆర్ కూడా పంపలేదని, ఒక్క అనుమతీ తెచ్చుకోలేదని తీవ్ర విమర్శలు చేశారు. వార్ధా, కాళేశ్వరం మూడో టీఎంసీలకు సగం అనుమతులు వచ్చినా, వాటిని పూర్తి చేయకుండా డీపీఆర్‌లను వాపస్ తీసుకున్న చరిత్ర రేవంత్ రెడ్డి పాలనదని ఎద్దేవా చేశారు.

## భారత్-ఈయూ డీల్‌తో పాకిస్థాన్‌కు వణుకు

భారత్ ఆక్రమించుకునే అవకాశాలు పెరగడంతో పాకిస్థాన్ వ్యాపార వర్గాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ మొత్తం ఎగుమతుల్లో దాదాపు 25 శాతం యూరోపియన్ యూనియన్‌కే వెళ్తున్నాయి. ముఖ్యంగా వస్త్ర పరిశ్రమ ఈయూ మార్కెట్‌పై భారీగా ఆధారపడి ఉంది. పాకిస్థాన్‌కు ప్రస్తుతంహోదా ఉండటంతో యూరోప్‌కు పన్నులు లేకుండా లేదా తక్కువ సుంకాలతో ఎగుమతులు చేయగలుగుతోంది. కానీ భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, ఇదే తరహా ప్రయోజనాలు భారత్‌కూ లభించనున్నాయి. దీంతో ఇప్పటివరకు పన్నులు చెల్లిస్తూ కూడా గట్టి పోటీ ఇచ్చిన భారత్, ఇకపై సుంకాలు లేకుండా ఎగుమతులు చేస్తే తమ ఉత్పత్తులకు డిమాండ్ తగ్గిపోతుందని పాక్ వ్యాపారులు భయపడుతున్నారు. భారత వస్త్ర పరిశ్రమ తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయగల సామర్థ్యం కలిగి ఉండటమే పాకిస్థాన్‌కు ప్రధాన ఆందోళనగా మారింది. భారత్‌కు 12 శాతం సుంకం ఉన్నప్పటికీ గతంలోనే యూరోపియన్ మార్కెట్‌లో తన ఉనికిని బలపరిచింది. ఇక ఇప్పుడు సుంకాలు తొలగితే, పాక్ వస్త్ర ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని పాక్ అధికారులు అంగీకరిస్తున్నారు. మరోవైపు '+ప్లా+' హోదాను కొనసాగించాలంటే పాకిస్థాన్ మానవ హక్కులు, కార్మిక చట్టాలు, ప్రజాస్వామ్య ప్రమాణాలకు సంబంధించిన కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కానీ భారత్‌తో ఈయూ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో అటువంటి కఠిన షరతులు తక్కువగా ఉండటమే పాక్‌కు మరింత ఆందోళన కలిగిస్తోంది. 2014లో +ప్లా+ హోదా లభించిన తర్వాత పాకిస్థాన్ యూరోప్‌కు వస్త్ర ఎగుమతులు 108 శాతం పెరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ మార్కెట్ ప్రమాదంలో పడుతుందన్న భయం నెలకొంది.

## అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా

(మొదటి పేజీ తరువాయి)

కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే 'ఐగాట్ కర్మయోగి' పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన వార్త అని, ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర అభ్యాసంపై చూపుతున్న నిబద్ధతకు ఈ ఘనత నిదర్శనమని ఆయన అన్నారు. నైపుణ్యం, చురుకుదనం, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా పరిపాలనను నిర్మించడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఖఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై కోటికి పైగా కోర్సు ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సుల పూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ఉద్యోగులు మొత్తం 4,290 కోర్సులలో ఈ శిక్షణ పూర్తిచేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ ఘనతను ప్రశంసించింది.

## ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 14న బడ్జెట్!

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు మరోసారి సిట్ నోటీసు

తెలంగాణలో రాజకీయంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 160 సెక్షన్ కింద విచారణకు హాజరుకావాలని కోరుతూ సిట్ అధికారులు రెండో విడత నోటీసును అందించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసంలోనే విచారణ నిర్వహిస్తామని నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు నందినగర్‌లోని ఆయన ఇంటి గేటుకు నోటీసులను అంటించారు. కేసీఆర్ అధికారిక చిరునామా నందినగర్‌గానే ఎన్నికల అఫిడవిట్‌లు, అసెంబ్లీ రికార్డుల్లో నమోదై ఉందని సిట్ స్పష్టం చేసింది. ఇంతకుముందు గురువారం రోజున సిట్ అధికారులు కేసీఆర్‌కు విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇచ్చారు. అయితే ఆయన వెంటనే సిట్‌కు లేఖ రాస్తూ స్పందించారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాను పూర్తిగా బిజీగా ఉన్నానని, అందువల్ల విచారణకు మరో తేదీ కేటాయించాలని కోరారు. కేసీఆర్ విజ్ఞప్తిని పరిశీలించిన సిట్ అధికారులు తొలుత సానుకూలంగా స్పందించారు. అయితే తాజాగా రెండో విడత నోటీసును జారీ చేస్తూ విచారణ తేదీని ఖరారు చేశారు. ఈ నోటీసులో కేసీఆర్ నివాసంలోనే విచారణ జరుగుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ తనను ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే విచారించాలని సిట్‌ను కోరినట్టు తెలిసింది. భద్రతా కారణాలు, సౌకర్యాల దృష్ట్యా ఎర్రవల్లి నివాసమే అనుకూలమని ఆయన వాదించారు. అయితే సిట్ అధికారులు ఈ అభ్యర్థనను సున్నితంగా తిరస్కరించారు. ఎర్రవల్లి వరకు కీలకమైన రికార్డులు, దస్త్రాలు తీసుకెళ్లడం సాధ్యం కాదని, విచారణకు అవసరమైన సాంకేతిక సదుపాయాలు నందినగర్ ప్రాంతంలోనే అందుబాటులో ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాదు, కేసీఆర్ అధికారిక చిరునామా నందినగర్‌గా నమోదై ఉండటమే విచారణను అక్కడే నిర్వహించడానికి ప్రధాన కారణమని వెల్లడించారు. కేసీఆర్ అభ్యర్థనపై సిట్ అధికారులు న్యాయ నిపుణుల సలహాను కూడా తీసుకున్నట్లు సమాచారం. చట్టపరంగా విచారణ ఎక్కడ జరపాలన్న అంశంపై సమగ్రంగా చర్చించి, అన్ని కోణాలను పరిశీలించిన తర్వాతే నందినగర్ నివాసంలోనే విచారణ చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం పూర్తిగా చట్టబద్ధంగానే తీసుకున్నామని సిట్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. విచారణ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఉండేందుకు అన్ని నిబంధనలను పాటిస్తున్నామని పేర్కొన్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేశారన్న ఆరోపణలతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో పలువురు పోలీసు అధికారులు ఇప్పటికే విచారణను ఎదుర్కొంటున్నారు. కీలక దస్త్రాలు, సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా రికార్డుల ఆధారంగా సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తోంది. సిట్ నోటీసులు జారీ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చలు మరింత వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ కేసులో చట్టప్రకారమే విచారణ జరుగుతోందని చెబుతుండగా, బీఆర్ఎస్ పార్టీ మాత్రం దీనిని రాజకీయ కక్ష సాధింపుగా అభివర్ణిస్తోంది. కేసీఆర్‌పై అక్రమంగా నోటీసులు జారీ చేసి రాజకీయ ఒత్తిడి తెచ్చే ప్రయత్నం జరుగుతోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం మాత్రం చట్టం ముందు అందరూ సమానమేనని, విచారణకు సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనే ఉందని స్పష్టం చేస్తోంది.

## హార్వర్డ్ కెనడీ స్కూల్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి సర్టిఫికెట్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ, విద్యావర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హార్వర్డ్ కెనడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన రాజకీయ నాయకులు, విధాన నిర్ణేతలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కోర్సులో భాగంగా ప్రజాపాలన, విధాన రూపకల్పన, సంక్షోభాల నిర్వహణ, ప్రజాస్వామ్య వ్యవస్థలో నాయకత్వ పాత్ర, గ్లోబల్ సవాళ్లపై స్పందన వంటి కీలక అంశాలపై తరగతులకు హాజరయ్యారు. ఆధునిక ప్రపంచంలో నాయకత్వానికి అవసరమైన దూరదృష్టి, నిర్ణయ సామర్థ్యం, ప్రజలతో అనుసంధానం వంటి అంశాలపై నిపుణులచే శిక్షణ పొందినట్లు సమాచారం. కెనడీ స్కూల్ సర్టిఫికెట్ స్వీకరణ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా పంచుకున్నారు. ఈ కోర్సుకు ప్రపంచంలోని 20 దేశాల నుంచి వచ్చిన సుమారు 60 మంది విద్యార్థులతో కలిసి తరగతులకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. విభిన్న దేశాల అనుభవాలు, పాలనా విధానాలు తెలుసుకునే అవకాశం లభించడం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న మార్పులు, ప్రజాపాలనలో వస్తున్న కొత్త ఆలోచనలు తనకు లోతైన అవగాహన కలిగించాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం అమెరికాలో తీవ్రమైన మంచు తుఫానుతో కూడిన వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఆ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఈ ప్రతిష్టాత్మక కోర్సును పూర్తి చేయడం తనకు ప్రత్యేక సంతృప్తినిచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాతావరణ కఠినత, ఉష్ణోగ్రతలు భారీగా తగ్గిన పరిస్థితుల్లో కూడా తరగతులకు హాజరై శిక్షణ పూర్తి చేసిన అనుభవం మరచిపోలేనిదిగా అభివర్ణించారు.



## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# చెంగిచెర్లలో దొంగతనాలు చేసిన నిందితుల అరెస్టు

## జైల్లో ఏర్పడిన స్నేహం ముఠాగా ఏర్పడి చోరీలు.

## ప్రెస్ మీట్‌లో డిసిపి సురేష్ కుమార్ వెల్లడి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్ జనవరి 30 : వరుస దొంగతనాలతో మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చెంగిచెర్లలో దొంగలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే ఎట్టకేలకు దొంగల ముఠా ను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ తలించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీజీపీ సురేష్ కుమార్ దొంగతనాల కు సంబంధించిన వివరాలు వెల్లడించడం జరిగింది. (ఎ 1) ఢిల్లీకి చెందిన మహాదేవ్ ఝ, (ఎ2) పవన్ గుప్తా,(ఎ 3) కాన్పూర్ కు చెందిన మంగళ సింగ్, గా గుర్తించారు. బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల లో వివిధ తొమ్మిది ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడి 250 గ్రాముల బంగారం, ఆరు కిలోల వెండి, రెండు లక్షల నగదు దోచుకుని వెళ్లిపోయారు. వీరిని పట్టుకునేందుకు ఛాలెంజ్ గా తీసుకొని సిసి టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి పట్టుకొని అరెస్టు చేసి దొంగ సొత్తు కొనుగోలు చేసిన బీహార్ కు చెందిన బిరేంద్ర (ఎ 4) ను కూడా వారెంట్ పై తీసుకువచ్చి ఇద్దరినీ రిమాండ్ కు తరలించామని మరో ఇద్దరిని బీహార్ నుంచి తీసుకు వస్తున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితులకు గతంలో పలు నేర చరిత్రలు, పలుచోరిలలో వివిధ ఏరియాలలో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయని ముఖ్యంగా నల్గొండ, జనగాం పోలీస్ స్టేషన్ లో పలు కేసుల్లో నిందితులుగా ఉన్నారని, నిందితుల నుండి రెండు లక్షల నాలుగు వేల రూపాయల నగదను, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై,కానిస్టేబుల్ సిబ్బందికి డిసిపి సురేష్ కుమార్ అభినందించి రివార్డులు అందించారు ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి నాగలక్ష్మి, మేడిపల్లి సిఐ ఆర్.గోవింద రెడ్డి, ఎస్సైలు నర్సింగ రావు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.







## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి ఘన నివాళులు

కుత్బుల్లాపూర్ జనవరి 30( వాయిస్ టుడే): మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా.ఎం . ఆ.బి.జె.జేమ్స్, డివిజన్ అద్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పండరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి .లాయక్, ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప , రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకై కృషి చేస్తా : బికేఆర్



కుత్బుల్లాపూర్ జనవరి 30( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదూర్ పల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గణతంత్ర దినోత్సవం రోజున సందర్శించిన బికేఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అక్కడ ఉన్నటువంటి ప్రధాన సమస్యలు ప్రధానోపాధ్యాయులు కిషోర్ రెడ్డి తెలియజేయడం జరిగింది ముఖ్యంగా విద్యార్థులకు గ్రౌండ్ పూర్తిగా గుంతల మయమై మురికి నీటితో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను కిషోర్ రెడ్డి తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించి 40 ట్రిప్పుల మొరం మట్టిని పంపి ఉదయాన్నే స్కూల్ గ్రౌండ్ కి చేరుకొని జెసిపి డోజర్లతో లెవెల్ చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది ఆయన మాట్లాడుతూ ఇక్కడున్నటువంటి విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉంటానని టాయిలెట్స్ మరియు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పిట్ల శ్రీనివాస్ ప్రవీణ్ ముదిరాజ్ వేణు కుమార్ రచ్చ నాయక్ శ్రీనివాస్ చారి హైమద్ భాయ్ మరియు టీం బి కే ఆర్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ జగదంబ దుర్గాదేవి జాతర మరియు 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 30(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధి సూరారం శివాలయ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ జగదంబ దుర్గాదేవి జాతర మరియు 19వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి శ్రీ జగదంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో దుర్గాదాస్ మహారాజ్ నాగరాజు, సుదర్శన్, నార్లకంటి దుర్గయ్య,నల్లనాగుల కృష్ణ,కూన శ్రావణ్ గౌడ్, శ్రీనాథ్, శ్రీకాంత్ రెడ్డి,అర్జున్ ముదిరాజ్,శ్రవణ్,శివ పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



హైద్రాబాద్, జనవరి 30: వాయిస్ టుడే: క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ హిమాయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రభంజనం సృష్టించింది. క్యాట్ లెవల్ -2 ఫలితాలలో క్యాష్ ప్రైజ్ (నగదు బహుమతిని) 15 మంది విద్యార్థులకు అందించారు అలాగే మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు - 59 మంది విద్యార్థులకు అందించారు . మెరిట్ ట్ సర్టిఫికెట్స్ -28 మంది విద్యార్థులకు అందిచారు. బహుమతులను (సర్టిఫికెట్స్ ను) పొందిన విద్యార్థులను, ఉపాధ్యాయులు, బ్రాంచ్ ప్రిన్సిపల్ మీనా, డీన్ రమేష్, వైస్ స్ ప్రిన్సిపల్, సి-ఇంచార్జి సరిత, ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ, కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాలలో విజయం సాధిందేల ప్రోత్సహించాలని చెప్పారు.



## సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్

హైదరాబాద్, జనవరి 30:వాయిస్ టుడే: పారిశ్రామిక మరియు వ్యాపార రంగాల్లో పోటీపడి సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రముఖ సౌందర్య నిపుణురాలు రమణి పెనుబాల ఏర్పాటు చేసిన మీయోరీ సెలూన్ ఒ అకాడమీ ను శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు ఉజ్వలమైన మరియు సమానమైన భవిష్యత్తు అందించేందుకు, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పలు ప్రభావవంతమైన విధానాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. అకాడమీ నిర్వాహకురాలు రమణి పెనుబాలను అభినందించిన ఎమ్మెల్యే, ఈ సంస్థ ద్వారా యువతికి నాణ్యమైన శిక్షణ అందించి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. రమణి పెనుబాల మాట్లాడుతూ, చర్మ సంరక్షణ, మేకప్ అప్లికేషన్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ కేర్, వాక్సింగ్, హెయిర్ అండ్ ఫేస్ ట్రీట్మెంట్స్ వంటి కోర్సుల్లో అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో ఆచరణాత్మక శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా యువతీయువకులు విజయవంతమైన కెరీర్‌ను ప్రారంభించేందుకు మార్గదర్శనం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వృద్ధి విశ్లేషకులు వేణు కళ్యాణ్, ప్రముఖ సంఘసేవకులు భాను కిరణ్ పసుల, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏ. విశ్వం తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 30( వాయిస్ టుడే): జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించు హనుమకొండ డిసిసి భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఆ మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రం రావడంలో తాను పోషించి పాత్ర అమోఘమని కొనియాడారు, మహాత్మా గాంధీ భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకం అని తెలియజేశారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వోదయ చరక సంఘటన కార్యక్రమాలలో ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ శాసనసభ్యులు నాయిని రాజేందర్, కె ఆర్ నాగరాజు, హనుమకొండ మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి అయూబ్ ఇతర కాంగ్రెస్ ముఖ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 4 లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు జనవరి 30( వాయిస్ టుడే): ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్య మంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ కి చెందిన కడాలి రాజేశ్వరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.


వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 31 జనవరి 2026



## జగదాంబ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ జనవరి 30( వాయిస్ టుడే): 129 – సూరారం డివిజన్ శివాలయ నగర్ లోని శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవాలయం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీశ్రీశ్రీ జగదాంబ (దుర్గాదేవి) అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ, దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్, సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నీలం కవిత మధు ముదిరాజ్

### నామినేషన్ పత్రాలతో దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు..

### నాలుగోవ వార్డ్ ఓటర్లు దగ్గరుండి నీలం మధు చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు నీలం కవితకు అందజేత

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని నాలుగో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా శుక్రవారం నీలం మధు సతీమణి నీలం కవిత నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు చిట్కుల్ దుర్గామాత ఆలయంలో నామినేషన్ పత్రాలు అమ్మ వారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నాలుగో వార్డ్ మహిళలు పెద్దఎత్తున నీలం నివాసానికి చేరుకుని మేము దగ్గరుండి కవితను గెలిపిస్తామని హామీ ఇచ్చి నీలం చేతుల మీదుగా నామినేషన్ పత్రాలు అందజేశారు.. అనంతరం ఇస్నాపూర్ ఐలా ఆఫీస్ లో నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..ద



## యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు అభ్యర్థిని తాళ్ల ప్రియదర్శిని నామినేషన్ ర్యాలీ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ఈరోజు అమ్మవారిని దర్శించుకుని దుర్గామాత ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నుండి గల్లీ గల్లీల నుండి అధిక సంఖ్యలో పార్టీ తరపునుండి జనాలు మహిళలు. యూత్ సభ్యులు. ఘనంగా ఊరేగించు కుంటు పటాసులు జెండాలు ఎగర వేసుకుంటూ భారీ జన సం ద్రోహంతో భారీ జనాలు తరలివచ్చారు .కండువాలు కప్పుకొని చాలా కృషి చేసినారు. అనురాధ. వేణు ముఖ్య అతిథులుగా రామ్ రెడ్డి ఎంతో కృషి చేసి మున్సిపల్ ఆఫీస్ వద్దకి వెళ్లి 6వ. వార్డ్అభ్యర్థినిగా ప్రియదర్శిని నామినేషన్ వేయించడం జరిగింది.

# మేడారం సమ్మక్క – సారాలమ్మ జాతరలో ప్రభాత భేరి

## మానవ విలువలు చాటుతున్న మంత్రి జూపల్లి



కుత్బుల్లాపూర్ జనవరి 30(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వందలాది మంది కళాకారులు "ప్రభాత భేరి " మోగించారు, సమాజం లో ప్రభలుతున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలపైన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్ని చైతన్యం చేస్తున్నాయి, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు ఆదేశాల మేరకు మరియు సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి సలాహ సూచనలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తూ సామజిక చైతన్యం చేయాలనే లక్ష్యం తో కళాకారుల కార్యక్రమాలు సాగుతున్నాయి.

ఆసియా ఖండం లోనే అతిపెద్ద జాతర అయిన తెలంగాణ సమ్మక్క సారక్క జాతరకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తారు అని, జాతరలో వచ్చే ప్రజలని చైతన్యం చేయాలనీ నిత్య జీవితం లో ప్రజలు వివిధ రకాలుగా ఎదురుకుంటున్న సమస్యలు,ఆ సమస్యలకు గల కారణాలు కళ రూపాలతో వివరించడం వలన జాతరకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా వింటున్నారు, గంజాయి భారిన పడుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, డ్రగ్స్ మత్తులో మునిగి బంగారం లాంటి భవితను నాశనం చేస్కుంటున్నా యువత గురించి, అనవసర ఆడంబరాలకు పోయి అప్పుల పాలవ్వుతూ కుటుంబాలు ఛిద్రం అవుతున్న తీరును మానవ విలువలు నశించి పోయి మత్తులో వావి వరుసలు మరిచి, క్షనీకానందం కోసం అక్రమ సంబంధాలతో, మానభంగాలు మర్డర్ లు జరగడం పట్ల సమాజం లో ప్రభలుతున్న విష సంస్కృతి ని అరికట్టాలని కళాకారులు కండ్లకు కట్టినట్టు వివిధ కళారూపాల ద్వారా వివరిస్తూ చైతన్యం చేస్తున్నారు.ఒగ్గుకత, హారికత, పల్లె సుద్దులు, నాటికలు, కోలాటం, డప్పు నృత్యాలు, ఒగ్గు డోలు నృత్యాలు,మరియు గాయకుల పాటలతో అనేక సమాజిక చైతన్య గేయాలు మొదలగు కళారుపాలతో కళా జాతర జరుగుతున్న తీరును మేడారం లో సమాజాన్ని చైతన్యం చేసే ప్రక్రియను చూసి ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క– సారక్క జాతర లో కళా రూపాల జాతర సాగుతుందని పలువురు విద్యావంతులు అభినందించడం, ప్రజా ప్రభుత్వం లో ప్రజల్ని చైతన్యం చేసే ప్రభాత భేరి ఇలాంటివి మరెన్నో జరగాలని సూచించడం మంచి పరిణామం అని ప్రభాత భేరి ఇంచార్జ్ దరువు అంజన్న, మరియు సలహామండలి సభ్యులు డా. దరువు ఎల్లన్న లు తెలియజేశారు.





## బొరబండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి అశోక్ మరియు బస్తి అధ్యక్షులు అనంద్ పుట్టినరోజు సంబరాలు

జూబ్లీహిల్స్ 30 జనవరి (వాయిస్ టుడే): బొరబండ బస్ స్టాప్ వద్ద బొరబండ కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తాన కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాసుల మహేష్ గౌడ్, పలు బస్తి అధ్యక్షులు, బాలరాజ్ గౌడ్, శివ కుమార్ గుప్త, హిదయత్, ఖదిర్, రవి నాయుడు, సుధాకర్ రెడ్డి, ధర్మా రెడ్డి, బాలు, అనిల్, వెంకట లక్ష్మి, జరీనా, తదితరులు పాల్గోన్నారు.



## అతివేగంతో మహిళలను ఢీ కొట్టిన ఎరుపు రంగు రాయల్ ఎన్ఫీల్డ్ వాహన దారుడు

### గుర్తిస్తే సమాచారం ఇవ్వండి: ముషీరాబాద్ ఎస్ఐ నస్రీన్

సికింద్రాబాద్, జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి): ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ రాయల్ ఎన్ఫీల్డ్ ఎరుపు రంగు మోటార్ బైక్ ను అజాగ్రత్తగా, అతివేగంగా డ్రైవ్ చేయడం వల్ల ఒక మహిళ కు గాయాలు అవ్వడానికి కారణం కావడంతో ముషీరాబాద్ పోలీసు స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. ఈ మేరకు ముషీరాబాద్ ఎస్ఐ నస్రీన్ తెలిపిన వివరాల ప్రకారం ఆల్ సౌదీ మండి కాస్ట్ టు కాస్ట్ సమీప ప్రాంతంలో అంబర్ పేట్ కు చెందిన కుమారి అనే మహిళ ను ఈనెల 8న ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ రాయల్ ఎన్ఫీల్డ్ ఎరుపు రంగు మోటార్ బైక్ ను అతి వేగంతో డ్రైవింగ్ చేయడంతో ఆమె తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నారన్నారు. దీంతో వెంటనే స్పందించి ఈ యాక్సిడెంట్ చేసి పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి అన్ని కోణాల్లో ప్రయత్నిస్తున్నామన్నారు. పైన పేర్కొన్న వ్యక్తులను ఎవరైన గుర్తిస్తే ఈ నంబర్ 8712660152 కు ఫోన్ ద్వారా తెలియపరచాలని కోరారు.



బోరబండ బస్ స్టాప్ బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించిన హైదరాబాద్ కలెక్టర్ హరి చందన.వైద్య సేవలను పరిశీలించి.రోగులతో మాట్లాడారు. - జూబ్లీహిల్స్ (వాయివే టుడే)



## మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా జిహెచ్ఎంసి ముందుకు సాగుతోంది

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 30 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముందుకు సాగుతోందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలోని తార్నాక డివిజన్ స్ట్రీట్ నంబర్--1, జనరలేట్ లేన్‌లో నూతనంగా నిర్మించనున్న ఆర్ఎంసీ (రెయిన్‌ఫోర్స్డ్ మెటల్ కాంక్రీట్) రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగింది. సుమారు 182 మీటర్ల పొడవుతో, రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు అభివృద్ధి పనులను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటీయూసీ జాతీయ అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు పనులను చేపట్టినట్లు డిప్యూటీ మేయర్ తెలిపారు. నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా వాహనదారులు, స్థానిక నివాసితులకు సౌకర్యవంతమైన రాకపోకలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, దీర్ఘకాలిక మన్నిక కలిగిన ఆర్ఎంసీ రోడ్లను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు ఈ రోడ్డు నిర్మాణంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధునిక వాస్తవిక కల్పన నవల

## గీతం కీలకోపన్యాసంలో పేర్కొన్న జేఎన్ యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లూనుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక–రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు.

సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు.



మలయాళ సాహిత్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి.అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశుభ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో విశ్లేషించారు. తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్‌లో సఫాయి మిత్రల కోసం వైద్య మరియు ఆరోగ్య పరీక్షా శిబిరం




హైదరాబాద్ (వాయిస్ టుడే ): శుభ్రమైన వీధులు, సక్రమంగా పనిచేసే నగరాల వెనుక సఫాయి మిత్రుల కృషి ఎంతో కీలకమైనది. బలమైన, సుస్థిర పట్టణ వ్యవస్థలను నిర్మించడంలో వారు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈ లక్ష్యంతో, సఫాయి మిత్ర సార్థక్ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్‌లో సఫాయి మిత్రల కోసం వైద్య మరియు ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సిలికాన్ ల్యాబ్స్ యొక్క జూ= నిధులతో , అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ (ూఔఖీ) ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ శిబిరానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) మరియు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం మద్దతు అందించాయి. ఇది ముందువరుసలో పనిచేసే పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమాన్ని బలోపేతం చేయడానికి చేసిన సమిష్టి ప్రయత్నంగా నిలిచింది.

సఫాయి మిత్ర సార్థక్, సఫాయి మిత్రుల భద్రత, గౌరవం మరియు జీవనోపాధిని బలోపేతం చేయడంపై దృష్టి సారించిన ప్రత్యేకమైన కార్యక్రమం. సంక్షేమ పథకాలతో అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు, వ్యక్తిగత రక్షణ పరికరాల (ూాజు) ప్రాప్తి, అవసరమైన ఆరోగ్య సేవలు అందించడం ద్వారా సఫాయి మిత్రులను అధికారిక వ్యర్థ నిర్వహణ వ్యవస్థలో సమగ్రంగా భాగస్వాములుగా చేర్చడం ఈ ప్రాజెక్ట్ యొక్క లక్ష్యం. ఈ వైద్య శిబిరంలో సఫాయి మిత్రులకు సమగ్ర సాధారణ వైద్య పరీక్షలు, ప్రారంభ దశలో ఆరోగ్య సమస్యలను గుర్తించే వైద్య సంప్రదింపులు నిర్వహించబడ్డాయి. అదనంగా కంటి పరీక్షలు, చూపు సామర్థ్య అంచనాలు చేపట్టబడగా, దృష్టి సరిచేయడానికి అవసరమైన వారికి కళ్లద్దాలు అందించబడతాయి . ఈ కార్యక్రమం ద్వారా 100 మందికి పైగా సఫాయి మిత్రులు లాభపడుతూ, వారి వృత్తి సంబంధిత ప్రధాన ఆరోగ్య ప్రమాదాలను పరిష్కరించి, నివారక వైద్య సేవలకు సకాలంలో ప్రాప్తిని కల్పించింది.

ఈ వైద్య శిబిరా ప్రారంభానికి నర్సింగి సర్కిల్--డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అతిధులుగా డా×× కె.ఎస్.రవి వైద్య అధికారి నార్సింగి సిర్కిల్, ముకేశ్ చోప్రా సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ ,ఎన్ వెంకటేష్ సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ , మరియు వాలెంటీర్స్ గా సిలికాన్ లాబ్స్ ఉద్యోగులు , అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు హాజరు అయ్యారు.

సఫాయి మిత్ర సార్థక్ కార్యక్రమం ద్వారా సఫాయి మిత్రుల పని పరిస్థితులను మెరుగుపరచడం, వారికి తగిన గుర్తింపు కల్పించడం, అలాగే వారి సామాజిక--ఆర్థిక అభ్యున్నతికి దోహదపడడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ ఒక స్వచ్ఛంద సంస్థ. ఇది పర్యావరణ పరిరక్షణ, సుస్థిర వ్యర్థ నిర్వహణ వ్యవస్థలను భారతదేశవ్యాప్తంగా ప్రోత్సహించడంలో నిబద్ధంగా పనిచేస్తోంది. పలు ఘన వ్యర్థ నిర్వహణ (రాశీశ్రీఅ౦ ఔురవ మీుఝుస్త్రవఎవత్) మరియు సాధారణ ప్రజల వ్యర్థాల గురించి ఆలోచన విధానాలను మార్చే కార్యక్రమాలను అమలు చేస్తూ, సర్క్యులర్ ఎకానమీ నిర్మాణానికి తోడ్పడుతూ, సఫాయి మిత్రులకు సాధికారత కల్పించి, సమాజంలో దీర్ఘకాలిక సానుకూల ప్రభావాన్ని సృష్టిస్తోంది.సఫాయి మిత్ర సార్థక్ ప్రాజెక్ట్ , సమర్థవంతమైన వ్యర్థ నిర్వహణను ముందుకు తీసుకెళ్లడంలో ఈ మార్పును క్రింది స్థాయినుంచి అమలు చేస్తున్న సఫాయి మిత్రులను సాధికారత కల్పించడంలో కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థల సమిష్టి కృషికి బలమైన నిదర్శనంగా నిలుస్తోంది. మన ఇళ్లను మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న సఫాయి మిత్రుల సేవలను గుర్తించి, గౌరవించడం అత్యంత అవసరం.

# లంబాడిపల్లి MPUPS పాఠశాలలో ఉచిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటు



## మిలాన్ గ్రూప్ సేవా కార్యక్రమానికి అభినందనలు



మాల్యాల మండలం / లంబాడిపల్లి, (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో మిలాన్ గ్రూప్ చేపట్టిన సేవా కార్యక్రమం ప్రశంసనీయంగా నిలుస్తోంది. సీసీటీవీ రంగంలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన మిలాన్ గ్రూప్, సేవాభావంతో ముందుకు వచ్చి ఉచితంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసి, ఉచితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మాల్యాల మండలం లంబాడిపల్లి గ్రామంలోని MPUPS ప్రభుత్వ పాఠశాలలో సీసీటీవీ కెమెరాల ఇన్‌స్టాలేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించబడింది. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వల్ల పాఠశాల ప్రాంగణంలో భద్రత మరింత పెరగడంతో పాటు క్రమశిక్షణ మెరుగుపడుతుందని, విద్యార్థుల రక్షణకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని విద్యావేత్తలు మరియు స్థానికులు అభిప్రాయపడ్డారు. మిలాన్ గ్రూప్ (అజ్జు భాయ్) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని లంబాడిపల్లి గ్రామ సర్పంచ్ మారాటి సంధ్యా రాణి సత్తయ్య, అంజి మామ, విద్యా నిధి కమిటీ సభ్యులు తదితరులు ఘనంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.







# ఇది కులగణన కాదు... జనగణన మాత్రమే

### కేంద్ర ప్రభుత్వానికి యూ-టర్న్

### బీసీలను, అన్ని కులాలను విస్మరించిన బీజేపీ

### కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్

హైదరాబాద్, (వాయిస్ టుడే): కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మరోసారి వెనుకబడిన వర్గాలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. ాజ / ాు / ాుఎజు= అని మాత్రమే పేర్కొని, ాదీజలను అలాగే అన్ని కులాలను ఉద్దేశపూర్వకంగా విస్మరించడం అవమానకరమని కాంగ్రెస్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం జనవరి 22న విడుదల చేసిన 33 ప్రశ్నలతో కూడిన గెజిట్‌లో ూఖజుూ×ాచీ--12లో కేవలం ాజ / ాు / ాుఎజు= అని మాత్రమే పేర్కొని, ాదీజ / +జుచీ అనే విభాగాన్ని పూర్తిగా తొలగించిందని తెలిపారు. అంతేకాకుండా ఆ ఫారమ్‌లో ఎక్కడా "జూూజు" అనే పదాన్ని ఉపయోగించకపోవడం ద్వారా ఇది కులగణన ఎలా అవుతుందని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా మరో జాతీయ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించనున్నట్లు ఈ సమావేశంలో ప్రకటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ నినాదం లి"జిస్కీ జిత్ని ఆబాది -- ఉస్కీ ఉత్ని హిస్సేదారి" ని ఆచరణలో పెట్టిందని రుద్ర సంతోష్ కుమార్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో అసెంబ్లీలో గెజిట్ విడుదల చేసి, మూడు నెలల పాటు ఇంటింటి సర్వే నిర్వహించి, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా సమగ్ర నివేదిక సిద్ధం చేశామని తెలిపారు. తెలంగాణలో 80కి పైగా ప్రశ్నలతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల అంశాలపై విస్తృత సర్వే నిర్వహించి, అన్ని వర్గాల లెక్కలను అసెంబ్లీ వేదికగా ప్రజల ముందుకు తీసుకువచ్చామని పేర్కొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం కేవలం 33 ప్రశ్నలకే పరిమితం కావడం, అందులో కులం, ాదీజలకు సంబంధించిన అంశాలను చేర్చకపోవడం, ప్రతి కుల వెనుకబాటుతనాన్ని కొలిచే ప్రశ్నలు లేకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటస్వామి, ఓబీసీ కన్వీనర్ కేతూరి వెంకటేష్, అధికార ప్రతినిధి కౌశిక్ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్, విజయ్ భాస్కర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ల అభ్యర్థుల నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సంద్రోహంతో సాగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నడిచారు. ర్యాలీ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అదే విధంగా మున్సిపాలిటీల్లో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ బలాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ జెండాలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగగా, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.



# హుస్నాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన బీజేపీ

హుస్నాబాద్, జనవరి 30: వాయిస్ టుడే: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి ముమ్మరమవుతున్న నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అన్ని మున్సిపాలిటీలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మున్సిపాలిటీకి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

తన నియామకం అనంతరం, గీతా మూర్తి నెరెడ్‌మెట్ నుండి వచ్చిన బీజేపీ మిత్రులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి హుస్నాబాద్‌ను సందర్శించారు. ఆమె వెంట సుధాకర్, రాజిరెడ్డి, మల్లికార్జున, మీనాక్షి గిరిధారి, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు. హుస్నాబాద్ చేరుకున్న తర్వాత, ఆమె రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చలు జరిపారు.ముఖ్య అతిథిగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డు కౌన్సిలర్ స్థానాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని గీతా మూర్తి తెలిపారు. పార్టీ దరఖాస్తులను పద్ధతి ప్రకారం పరిశీలిస్తోందని, స్థానిక నాయకులతో సంప్రదించిన తర్వాత అభ్యర్థులను ఖరారు చేసి, వారికి బి-ఫారాలు అందజేస్తామని ఆమె చెప్పారు. అదే రోజు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనపై తీవ్రమైన ఆరోపణలు ఎదురవుతున్నందున ప్రజలు ఇకపై కేసీఆర్‌ను, ఆయన పార్టీని విశ్వసించడం లేదని ఆమె అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. తెలంగాణకు నిధులు తెస్తున్నానని చెబుతున్న ఆయన, దావోస్‌కు వెళ్లి రాష్ట్రంలో కనిపించడం లేదని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే, ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీని కూడా మర్చిపోతారని ఆమె హెచ్చరించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్‌కు సీఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించారని, ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని గీతా మూర్తి హైలైట్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చి, పార్టీ విజయాన్ని ఖాయం చేయాలని ఆమె హుస్నాబాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, సీనియర్ నాయకులు రామ్ గోపాల్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ కోరపాటి విజయ్ కుమార్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తీగల బంధం..అల్లుకుంటోంది!



ఖమ్మం : ఖమ్మంలో మున్నేరు నదిపై రూ.180 కోట్ల అంచనాతో నిర్మిస్తున్న తీగల వంతెన (సస్పెన్షన్ బ్రిడ్జి) రెండు నెలల్లో అందుబాటులోకి రానుంది. వంతెన నిర్మాణంలో భాగంగా కాల్వొడ్డు, జలగంనగర్.. రెండువైపులా కలిపి వయాడెక్ట్ పోర్షన్ (అప్రోచ్ భాగం) 390 మీటర్ల పొడవు ఉంది. కాల్వొడ్డు వైపు కాంక్రీట్ స్లాబ్ పూర్తవగా జలగంనగర్ వైపు కాంక్రీట్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండువైపులా వయాడెక్ట్ పోర్షన్ మధ్య భాగం రివర్ బెడ్ (నది భాగం) సుమారు 300 మీటర్లు పొడవు ఉంటుంది. రివర్ బెడ్ పోర్షన్‌లో రెండు పైలాన్‌లు ఎత్తుగా నిర్మించారు. వీటి ఆధారంగా తీగలపై రివర్ బెడ్ ఏరియాలో వంతెన స్లాబ్‌లు అమర్చే పనులు త్వరలో చేపట్టనున్నారు.

# కానరాని కార్యదర్శి... కష్టాల్లో గ్రామ ప్రజలు

**అధికారుల చేతివాటమా? రాజకీయ ఒత్తిడిలా?**

**జీతం ఒకచోట... విధులు మరొకచోట!**




చిగురుమామిడి, జనవరి 30 (వాయిస్ టుడే) : కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం, ముదిమాణిక్యం గ్రామపంచాయతీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో నిత్యావసర పనుల కోసం కార్యాలయానికి వచ్చిన గ్రామస్తులు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరాల్సిన ఈ కీలక వ్యవస్థలో నెలకొన్న గందరగోళం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇక్కడ గతంలో విధులు నిర్వహించిన గ్రామ కార్యదర్శిపై ఏవైనా ఆరోపణలు ఉన్నాయా? ఉంటే ఎలాంటి కారణాలతో డిప్యుటేషన్‌పై పంపించారు? ఆయనను రిలీవ్ చేసిన అధికారులు ఎవరు? అన్న ప్రశ్నలకు ఇప్పటివరకు స్పష్టమైన సమాధానాలు లభించడం లేదు. అధికారుల చేతివాటమా? లేక రాజకీయ ఒత్తిడుల ఫలితమా? అన్న సందేహాలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే---ముదిమాణిక్యం గ్రామపంచాయతీ నుంచే జీతభత్యాలు తీసుకుంటున్న కార్యదర్శి, వాస్తవానికి మరెక్కడో విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఇన్‌చార్జి కార్యదర్శి వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ, ప్రజలకు కావాల్సిన ధ్రువపత్రాలు, పథకాల సమాచారం, అభివృద్ధి పనులపై స్పష్టత లేక అవస్థలు తప్పడం లేదు.

ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ ఫలాలు పూర్తిస్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు 'ఇది బిల్ కలెక్టర్ పని', 'అది కార్యదర్శి పరిధి' అంటూ పరస్పర వివరణలతో కాలయాపన చేయడమే తప్ప, సమస్యలకు పరిష్కారం లభించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"కార్యదర్శి ఎప్పుడు వస్తారు?", "ఇన్‌చార్జిలే ఎప్పటికీ కొనసాగుతారా?", "ప్రత్యేకంగా పూర్తి స్థాయి కార్యదర్శిని నియమిస్తారా?" అన్న ప్రశ్నలు గ్రామ ప్రజల నోట వినిపిస్తున్నాయి. గ్రామాభివృద్ధి ఎటు పోతోంది? ప్రభుత్వ పథకాలు నిజంగా ప్రజలకు అందుతున్నాయా? అన్న సందేహాలతో ముదిమాణిక్యం వాసులు ఎదురు చూస్తున్నారు.

అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి, గ్రామానికి పూర్తి స్థాయి కార్యదర్శిని నియమించి, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, 'కానరాని కార్యదర్శి--కనిపించని అభివృద్ధి' అన్న ఆరోపణలు మరింత బలపడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి

కరీంనగర్,జనవరి30(వాయిస్ టుడే): ఫిబ్రవరి 8, 9న జరిగే డివైఎఫ్ఐ 6వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి కోరారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు డి నరేష్ పటేల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రత పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వాన్ని విమర్శించారు.అధికారంలోకి రాకముందు ప్రభుత్వము దశలవారీగా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వము నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ భృతి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం ఉందని ఆయన అన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో ఆర్థిక దోపిడిని అరికట్టడంలో జిల్లా వైద్యాధికారి రాష్ట్ర ప్రభుత్వము నేటి వరకు పరిరక్షణ చేయకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో భవిష్యత్ కార్యాచరణ కొరకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి రాజు నాయక్, శివ,విజయ్,సునీల్,అరవింద్,రాజు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించిన ముల్కనూరు మోడల్ స్కూల్ పీడీ రమ్య యాదవ్

### హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్



చిగురుమామిడి, జనవరి 30 (వాయిస్ టుడే) : చిగురుమామిడి మండలంలోని టి.జి.ఎం.ఎస్ ముల్కనూరు మోడల్ స్కూల్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తాను చాటింది. ఈ పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రమ్య యాదవ్ కబడ్డీ రంగంలో జాతీయస్థాయిలో మరో విశేష ఘనతను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 27 నుంచి 30 వరకు నిర్వహించిన 72వ సీనియర్ నేషనల్ కబడ్డీ చాంపియన్‌షిప్కు ఆమె రిఫరీగా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రానికి చెందిన రమ్య యాదవ్, గత కొన్నేళ్లుగా కబడ్డీ క్రీడలో ఆటగాళ్లకు శిక్షణ ఇస్తూనే, రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి వరకు రిఫరీగా తన ప్రతిభను నిరూపించుకుంటూ వస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ పోటీలకు రిఫరీగా ఎంపిక కావడం ఆమె క్రీడా పరిజ్ఞానం, అనుభవం, నిబద్ధత, క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనమని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ మాట్లాడుతూ,

"రమ్య యాదవ్ జాతీయ స్థాయిలో రిఫరీగా ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వకారణం. ఆమె కృషి, అంకితభావం, క్రమశిక్షణ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థాయిలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. అలాగే టీజీఎంఎస్ ముల్కనూరు యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు రమ్య యాదవ్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయం పాఠశాల క్రీడా రంగానికి మరింత గుర్తింపును తీసుకువచ్చి, భవిష్యత్తులో మరెందరో విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రేరణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.



## గ్రామ ప్రజలంతా వివక్షత లేకుండా జీవనం సాగించాలి

## - నిరక్షరాస్యతను నిర్మూలించుకోవాలి

### పెద్దంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

జమ్మికుంట జనవరి 30 (వాయిస్ టుడే) : జమ్మికుంట మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎగితపద్మ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించాలని వయస్సుతో తేడా లేకుండా అందరూ చదువుకోవాలని, గ్రామంలో నిరక్షరాస్యత అనేదే లేకుండా చేయాలని తెలుపడం జరిగింది. గ్రామంలో రెండు వర్గాల పద్ధతి పాటించరాదని పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రతి వ్యక్తి దేవాలయానికి వెళ్లే హక్కు ఉన్నదని, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రతత్వంగా జీవించాలని ఆర్టికల్ 25 లో భారత దేశంలోని ప్రతి వ్యక్తి ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో తెలిపారు అన్నారు. బాల్యవివాహాలు ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జోగిని వ్యవస్థ నిర్మూలించాలని తెలిపారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా మార్చుటలో పెద్దంపల్లి గ్రామ ప్రజల సమక్షంలో స్పర్ష్ లేప్రసి అవేర్నెస్ క్యాంపెనింగ్ సందర్భంగా ప్రజలందరి చేత తమ వంతు ప్రయత్నం చేస్తామని, తమ గ్రామంలో ఆ వ్యాధి లక్షణాలు ఉన్న వారి పట్ల వివక్ష చూపించకుండా వారికి వ్యాధి నిర్మూలనకై ప్రభుత్వం వారు చేస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి మోటివేట్ చేసి వ్యాధి నిర్మూలనకై కృషి చేస్తామని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, గ్రామ కార్యదర్శి ప్రదీప్, ఏఎన్ఎం శ్యామల, ఆశ వర్కర్లు సుమలత స్వరూప, అంగన్వాడి టీచర్ రమాదేవి, జి పి ఓ పాక సతీష్, వార్డు సభ్యులు, నవీన్, హరీష్ ,రాజ్ కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: ప్రణవ్

**- నియోజకవర్గంలో సమ్మక్క సారలక్క జాతరలో మొక్కులు చెల్లించిన పార్టీ చీఫ్**

**- వనం నుండి జనంలోకి వనదేవతలు**

హుజురాబాద్ జనవరి 30 (వాయిస్ టుడే): కుంకుమ భరణీ దేవతగా,కోట్లాది మంది కొంగు బంగారంగా నిలిచిన వన దేవతల ఆశీస్సులు హుజురాబాద్ ప్రజలందరిపై ఉండాలనీ కోరుకుంటున్నట్లు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. శుక్రవారం రోజున హుజూరాబాద్ పట్టణ పరిధిలోని రంగనాయకుల గుట్ట, మండల పరిధిలోని జూపాక గ్రామంలో,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్,వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంగా జరుగుతున్న సమ్మక్క సారలక్క జాతరకు ఆయన హజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ పార్టీ ఇంచార్జికు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పోరాట పటిమకు స్ఫూర్తిగా నిలిచిన సమ్మక్క సారలక్క తల్లులను దర్శించుకోవడం సంతోషంగా ఉందని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామని,భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న జాతర కమిటీ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ప్రణవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ,మండల,జమ్మికుంట పట్టణ,వీణవంక మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలీ

**- రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు**

**హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**



హుజురాబాద్ జనవరి 30 (వాయిస్ టుడే): జనవరి 1 నుండి 31, 2026 వరకు రోడ్డు భద్రత మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ నెల రోజుల ప్రచారంలో 'సడక్ సురక్ష - జీవన్ రక్ష' ఇతివృత్తంతో బైక్ ర్యాలీలు, అవగాహన సదస్సులు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సురక్షితమైన ప్రయాణం ఈ ఏడాది "సడక్ సురక్ష - జీవన్ రక్ష" (రోడ్డు భద్రత - ప్రాణ రక్షణ) అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. లక్ష్యం రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ 31 రోజుల ప్రణాళికను అమలు చేసింది. నిర్వహించిన కార్యక్రమాలు హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు.థీమ్ సడక్ సురక్ష - జీవన్ రక్ష కార్యక్రమాలు వాహనదారులకు కౌన్సెలింగ్, బైక్ ర్యాలీలు, ఉల్లంఘనులపై జరిమానాలు, పాఠశాల విద్యార్థులకు అవగాహన ఈ నెల రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాల వల్ల రోడ్డు భద్రతపై ప్రజలలో అవగాహన పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి పరీక్షలు మరియు డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మాసోత్సవాల ద్వారా రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెలకే పరిమితం కాకుండా, ప్రతిరోజూ పాటించాల్సిన బాధ్యత అని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## 24వ వార్డులో మార్పు రాజకీయాలకు శ్రీకారం

**కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అరికిల్ల స్రవంతి భానుచందర్**

**- ఆదరించండి వార్డు అభివృద్ధికి పాటుపడుతా**



జమ్మికుంట జనవరి 30 (వాయిస్ టుడే): పట్టణంలోని పద్మశాలి కాలనీ 24వ వార్డులో మున్సిపల్ ఎన్నికలు రోజు రోజుకీ రాజకీయంగా వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అరికిల్ల స్రవంతి భానుచందర్ శుక్రవారం నామినేషన్ పత్రాలు సమర్పించడంతో ఎన్నికల సమీకరణలు మారుతున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

నామినేషన్ అనంతరం స్రవంతి మాట్లాడుతూ...ఇన్నాళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరమైన 24వ వార్డులో ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల సమయం వచ్చినప్పుడు మాత్రమే కనిపించే నాయకత్వానికి ప్రజలు విసిగిపోయారని, వార్డు ప్రజలకు అవసరమైనది మాటలు కాదు -- పనిచేసే ప్రతినిధి అని ఆమె పరోక్షంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు.

కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలు సంవత్సరాలుగా అలాగే ఉండిపోయాయని అన్నారు. ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడే నాయకత్వమే కాంగ్రెస్ పార్టీదని ఆమె చెప్పారు. ప్రజల ఓటు హక్కును నిర్లక్ష్యం చేసిన వారికే ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని, అభివృద్ధి కోసం నిజంగా కృషి చేసే వారికే మద్దతు లభిస్తుందని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో వ్యక్తిగత లాభాల కోసం రాజకీయాలు చేసే శక్తులకు కాకుండా, ప్రజా సంక్షేమాన్ని ముందుకు నడిపించే 'చేతి గుర్తు'కు ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. భారీ మెజారిటీతో గెలిపిస్తే 24వ వార్డును అభివృద్ధిలో ముందుండే వార్డుగా మార్చుతానని హామీ ఇచ్చారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. 24వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి బరిలోకి దిగడంతో ప్రతిపక్షాల్లో చర్చ మొదలైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 25వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి వెన్నం సతీష్ నామినేషన్



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 25వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా వెన్నం సతీష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో వార్డు ప్రజలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. నామినేషన్ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. అభ్యర్థి వెన్నం సతీష్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు మాట్లాడుతూ 25వ డివిజన్‌లో బీజేపీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, యువత అభ్యర్థికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. నామినేషన్ అనంతరం పార్టీ శ్రేణులు నినాదాలతో ఉత్సాహంగా ముందుకు సాగారు.



## నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు ఈ మున్సిపల్ ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బిజెపి పార్టీ అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని చేసిరన్నారు బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు దేశంలో ప్రధానమంత్రినరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేశం గౌడ్ నర్సాపూర్ బిజెపి ఇన్చార్జ్ మురళీధర్ యాదవ్ మాజీ జిల్లా చైర్ పర్సన్ రాజమణిమురళీధర్ యాదవ్ మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్ పాపన్న గారి రమేష్ గౌడ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### క్షేత్ర స్థాయి పర్యవేక్షణ మరింత పెంచాలి

### జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్



కరీంనగర్,జనవరి30(వాయిస్ టుడే):జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి,వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్‌కు వచ్చిన ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు.ఎస్సీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత ఘటనలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆయన సూచించారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు అర్హులైన అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెంచాలని సూచించారు.ఎస్సీ వర్గాల విద్యా ప్రగతి,ఆర్థిక సాధికారత,జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న విద్య, ఉపాధి,గృహనిర్మాణం, ఆరోగ్యం,సామాజిక భద్రత పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్కాలర్‌షిప్‌ల పంపిణీ,హాస్టళ్ల వసతులు,స్వయం ఉపాధి యూనిట్లు,ఆర్థిక సహాయం, భూ సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఎస్సీఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అట్రాసిటీ కేసులపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విచారణ వేగవంతం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్సీఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు,ఆర్డీవో కె మహేశ్వర్,అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు నాగైలేశ్వర్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అనిల్ ప్రకాష్,ఏసీపీ వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వన దేవతలకు మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూరు,జనవరి30(వాయిస్ టుడే):నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే సత్యనారాయణ చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్ హుజరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం పార్టీ నాయకులు దుర్గం తిరుపతి, గొట్టె మధు,గాజుల మహేష్, నాయిని రమేష్,జనగాం రాజయ్య,కీసర సంపత్,ఆడెపు అజయ్, ఇషామొద్దీన్ ,వెంగళ శ్రీనివాస్ పాల్గొన్నారు.మానకొండూరు మండలం కొండపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వన దేవతలకు ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,మ్యాడ తిరుపతి రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, నాగశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోనీ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వన దేవతలకు ఎత్తు బంగారంతో ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.బెజ్జంకి మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ఎత్తు బంగారం చెల్లించుకున్నారు. తోటపల్లి గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలోఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.



## ఎంఐఎం పార్టీకి భారీ షాక్

కరీంనగర్,జనవరి30(వాయిస్ టుడే); 31వ డివిజన్ ఆలీబాబా మరియు 59వ డివిజన్ అఖిల్ ఫెరోస్ ఎంఐఎం పార్టీ మాజీ కార్పొరేటర్ లు వారి అనుచరులతో ఎంఐఎం పార్టీని వదిలి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే గంగుల పార్టీ కండువా కప్పి పార్టీలోకి  ఆహ్వానించారు.



## వనదేవతలను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,జనవరి30(వాయిస్ టుడే): కుటుంబ సభ్యులతో కలిసి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రేకుర్తిలో ని సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు.

## వనదేవతల జాతర.. భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట (వాయిస్ టుడే )జనవరి 30: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామంలో వనదేవతలైన సమ్మక్క సారక్క జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ దేవత అయినటువంటి పోచమ్మ తల్లికి అన్ని వర్గాల ప్రజలు బోనాలు సమర్పించడం జరిగింది  గ్రామంలో బైండ్ల కళాబృందం గొట్టే  రవీందర్ పంబల రాకేష్  ఆధ్వర్యంలో  వారి ఆటపాటలతో గ్రామంలో పండగ వాతావరణ సంబరాలు అంబరాన్ని అంటాయి   ఇందులో భాగంగా సార్లమ్మ గద్దెపై కొలువు తీరడం భక్తులు భారీ సంఖ్యలో రావడం జరిగింది మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వన దేవతలైన సమ్మక సారక్క జాతరకు హాజరు కావాలి అని గ్రామ సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ ఆహ్వానం పలికారు.

## బీఆర్ఎస్ కు మరో షాక్...

### బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్

### 35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్, బండి ప్రశాంత్‌లను బీజేపీలోకి ఆహ్వానించిన కేంద్ర మంత్రి



కరీంనగర్,జనవరి30(వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బీఆర్ఎస్ సీనియర్ నేత,35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్ బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతోపాటు కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ సైతం కాషాయ కండువా కప్పుకున్నారు. తమ అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. సంజయ్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు వారికి కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు ఓదెలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కోసం నయాపైసా తీసుకురాలేదంటూ కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చుతూ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్రం తెచ్చిన నిధుల వివరాలను వెల్లడించారు.కేంద్రం నుండి దాదాపు 1500 కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేశానని తెలిపారు.కరీంనగర్ కార్పొరేషన్ కళ్లుండి చూడలేని కబోధులు కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు.ఎలక్షన్స్ సమయంలో తప్ప కరీంనగర్ ముఖం చూడని నాయకులు తనపై ఆరోపణలు చేస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.కరీంనగర్ పార్లమెంట్ ప్రజల పక్షాన నేను చేసిన పోరాటాలు, కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చానో, ఏయే ప్రాజెక్టులు,పథకాలు తీసుకొచ్చానే ప్రజలకు తెలుసనని పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో మీ కళ్ల ముందు కన్పిస్తున్న ప్రతి పని,జరిగిన అభివృద్ధి కేంద్రం ఇచ్చిన నిధులతోనే జరిగిందనేది ముమ్మాటికీ నిజం. ఎన్నికల ప్రచారంలో పూర్తి వివరాలతో ప్రజలకు ముందుకు వెళతానని స్పష్టం చేశారు.




## సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా కారాగారం పరిశీలన

కరీంనగర్, జనవరి 30 (వాయిస్ టుడే):జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె రాణి జిల్లా కారాగారాన్ని సందర్శించి ఖైదీలకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో మాట్లాడుతూడబ్బుపై వ్యామోహంతో గంజాయి సేవించిన,అమ్మిన,కలిగి ఉన్న కఠినమైన శిక్షలు కలవని, నేరాలు అలవాటు చేసుకోకూడదని తెలియజేశారు.విచారణ ఖైదీలు జిల్లా కారాగారాన్ని ఒక పరివర్తన కేంద్రంగా భావించాలని,కారాగారంలో గడిపిన కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటకు వెళ్లిన తర్వాత క్షనికావేశానికి లోను కాకుండా ఉండాలని తెలియజేశారు. ఎటువంటిన్యాయసహాయమైన కారాగారంను సందర్శిస్తున్న ఉచిత న్యాయవాదులను సంప్రదించి న్యాయ సహాయము పొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్,జైలరు శ్రీనివాస్, కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

## వనదేవతలు సమ్మక్క - సారళమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం



గంగాధర,జనవరి 30 (వాయిస్ టుడే):చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో సమ్మక్క - సారళమ్మల జాతర మహోత్సవంలో సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం గద్దెలపై కొలువు తీరిన వనదేవతలను దర్శించుకొని అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.

## బీడీ మంటలతో వృద్ధుడు సజీవదహనం

### చిగురుమామిడిలో హృదయ విదారక ఘటన




చిగురుమామిడి, జనవరి 30 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి హృదయాన్ని కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొన్నం ఆగయ్య (80) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు సజీవదహనమై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

వివరాల్లోకి వెళితే... పొన్నం ఆగయ్య వృద్ధాప్య కారణాల వల్ల గత ఆరు--ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఆయనకు బీడీలు తాగే అలవాటు ఉంది. ఆయన భార్య కనకవ్వ జీవనోపాధి కోసం కరీంనగర్లో కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. గురువారం సాయంత్రం కూడా ఆమె కూరగాయలు అమ్మేందుకు కరీంనగర్‌కు వెళ్లింది. అదే సమయంలో ఆగయ్య తన ఇంటిలోని ఒక గదిలో ఒంటరిగా నిద్రిస్తున్నాడు. పక్కగదిలో ఆయన కుమారుడు సమ్మయ్య నిద్రించగా, అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో ఆగయ్య నుంచి మూలుగులు వినిపించడంతో సమ్మయ్య ఉలిక్కిపడి లేచాడు. వెంటనే తండ్రి గదికి వెళ్లి తలుపు తట్టగా లోపల నుంచి స్పందన లేకపోవడంతో తలుపుకు గడియ వేసి ఉండటాన్ని గమనించాడు.

అనుమానం కలగడంతో కిటికీ ద్వారా లోపల చూసిన సమ్మయ్య, ఆగయ్య శరీరానికి మంటలు అంటుకుని మండుతున్న దృశ్యాన్ని చూసి భయాందోళనకు గురయ్యాడు. వెంటనే చుట్టుపక్కల వారిని లేపి గడ్డపార సహాయంతో తలుపును బలవంతంగా తెరిచారు. అయితే అప్పటికే ఆగయ్య తీవ్రంగా కాలిపోయి ప్రాణాలు కోల్పోయి ఉన్నట్లు గుర్తించారు.

ప్రాథమిక విచారణలో... ఆగయ్య రాత్రి బీడీ తాగేందుకు అగ్గిపుల్ల గీసే క్రమంలో మండుతున్న అగ్గిపుల్ల అనుకోకుండా మంచంపై ఉన్న బొంతపై పడటంతో మంటలు చెలరేగి, అవి శరీరానికి అంటుకుని ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై మృతుని కుమారుడు సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతుడు ఆగయ్యకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ విషాద ఘటనతో గ్రామంలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొనగా, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.



## ముక్కిన బియ్యం తిని 55 గొర్రెలు మృతి

రాజన్న సిరిసిల్ల  చందుర్తి ,జనవరి 30: చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారులో ముక్కిన బియ్యం తిని 55 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఓ రైస్ మిల్లులోని కెమికల్ కలిపిన, ముక్కిపోయిన బియ్యాన్ని బయట పారబోయడంతో వాటిని తిన్న 55 గొర్రెలు మృతి చెందగా, మరో 60 గొర్రెలు అస్వస్థతకు గురయ్యాయని వాటి కాపరులు తెలిపారు. కథలాపూర్ మండలం తాండ్యాల, గంభీర్పూర్ గ్రామాలకు చెందిన గొర్రెలు మృత్యువాత పడ్డాయని, నష్టపరిహారం అందించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 31 జనవరి 2026

# మున్సిపల్ బరిలో పూదరి వరప్రసాద్

## 11వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు..

## 11వార్డు ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధిహుస్నాబాద్ జనవరి 30: రాష్ట్రంలోమున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది దీంతో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతుంది మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది అయితే ఈసారి మున్సిపల్ పరిధిలోని 11వార్డులో లో పూదరి వరప్రసాద్ పోటీ చేస్తున్నారుమున్సిపల్ రాజకీయాల్లో పూదరి వరప్రసాద్ తనదైన శైలిలో ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో పూదరి వరప్రసాద్ కుమంచి పేరు ఆదరణ ఉంది గతంలో రెండుసార్లు పోటీ చేసిన అనుభవం ఉంది సమస్యలపై అవగాహన ఉంది వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది పూదరి వరప్రసాద్ కిఅన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పూదరి వర ప్రసాద్ని కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను సదా కోరుతున్నారు.



## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి.. నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి,30: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు.గుంపులు గుంపులుగా రావడం,నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు.సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ,మెటల్ డిటెక్టర్లు,బారికేడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో శాంతియుత,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

## దయాళ్ సేవలు మరువలేనివి..



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 30: విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ప్రస్థానం ప్రారంభించి ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే దేశంలోనే మొట్టమొదటి గిరిజన బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ గా కూడా వ్యవహరించి తానే అభివృద్ధికి అహర్నిశలో కృషి చేసి కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గత ఆగస్టులో రిటైర్ అయిన శ్రీరామ్ విద్య ప్రాంగానికి చేసిన సేవలు మరువలేనివని భావితరాల వారు ఆ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి యోగితా రానా ప్రభుదయాలను ప్రత్యేకంగా అభినందిస్తూ పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈరోజు కలెక్టరేట్లో జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖలో మరువలేని సేవలు అందించి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతలగా తీర్చిదిద్ది వారికి సరైన మార్గదర్శకత్వం వహించిన వీరి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. తదుపరి రాష్ట్ర విద్యాశాఖ వారు ప్రతినెల రిటైర్ అయ్యేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు పంపే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెలలో పదవీ విరమణ పొందబోతున్న ఏడుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పంపిన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి .నాగలక్ష్మి,, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 30: సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గద్దెలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెలను ఎస్పీ దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేసిన బందోబస్తును పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు,సీఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానపద స్థితిలో వ్యక్తి మృతి



నర్సాపూర్ (వాయిస్ టుడే): హత్నూర మండల్ బోరుపట్ల గ్రామ శివారులో శుక్రవారం నాడు ఉదయం 11 గంటల సమయంలో గ్రామ శివారులోని పత్తి కుంట చెరువులో ఒక మగ వ్యక్తి శవం కనబడుతుందని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు పత్తి కుంట దగ్గరకు స్థానిక పోలీసులు వెళ్లి చూడగా ఒక మగ వ్యక్తి శవం కలదు ఇట్టి వ్యక్తి వయసు సుమారు 40 సంవత్సరాల వరకు ఉండవచ్చు శరీరంపై ఎలాంటి బట్టలు లేకుండా ఓన్లీ అండర్వేర్ మాత్రమే కలిగి ఉన్నాడు.మరియు అక్కడ చెరువు సమీపంలో అతని యొక్క పాయింటు, షర్టు, బనియన్ మరియు స్లిప్పర్స్ కలవు.కావున ఎవరైనా గుర్తు పడితే హత్నూర పోలీస్ స్టేషన్ ను సంప్రదించగలరు.



## పల్వనూరు గ్రామంలో ఎమ్మెన్నార్ సహజనంతో ఉచిత వైద్య శిబిరం

నర్సాపూర్ (వాయిస్ టుడే) నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని పల్వనూరు గ్రామంలో శుక్రవారం నాడు కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని, పల్వనూర్ గ్రామ సర్పంచ్ రాయుడుఆధ్వర్యంలో, పంచాయతీ ఆవరణలో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అన్ని రోగాలకు సంబంధించిన వైద్య నిపుణులు పాల్గొని, బిపి బరువు, షుగరు, మరియు రక్త పరీక్షలు నిర్వహించి అనారోగ్యలకు మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు, శిబిరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు అందరూ చికిత్స పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెన్నార్ వైద్యాధికారి మాట్లాడుతూ... కుష్టి వ్యాధి ఇప్పటికీ ఒక సవాలుగా ఉంది, దానికిసరైన చికిత్సతో ఇది పూర్తిగా నయం చేసుకోవచ్చు అని, కుష్టి వ్యాధి సంకేతాలు, లక్షణాలు మరియు ఇతర రోగాల చికిత్స పద్ధతుల గురించి వైద్యులు వివరిస్తూ గ్రామస్తులకు అన్ని రోగాల గురించి అవగాహన కల్పిస్తు.. క్యాంపు ద్వారా మా హాస్పటల్ కి వస్తే ఉచితంగ వైద్యం చేస్తామని ఆయన తెలిపారుతెలిపారు.ఈ క్యాంపులో వైద్యులు వెంకట సుబ్బారెడ్డి ( జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ సుస్మిత ( జనరల్ సర్జరీ), డాక్టర్ ఆయేషా ( ఓ బి జి వై ), డాక్టర్ గోపి ( ఆర్తో), డాక్టర్ శ్రీజ ( పీడియాట్రిక్ ), డాక్టర్ అఖిల ( కంటి నిపుణులు ), డాక్టర్ శరణ్య ( ఈ ఎన్ టి), డాక్టర్ మధుమతి ( డివిఎల్), డాక్టర్ సారిక, కే వెంకట్ చౌదరి కార్పొరేట్ రిలేషన్షిప్ మేనేజర్ గార్లు గ్రామస్తులు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 30: తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి.

మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ హర్షిత సహకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహోదం సర్పంచ్ అరూరి నరేష్



మాడ్గులపల్లి జనవరి 30(వాయిస్ టుడే) : మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని మాడ్గులపల్లి సర్పంచ్ ఆరూరి నరేష్ అన్నారు. మాడుగులపల్లి మండల కేంద్రంలోని శనివారం సెవెంత్ డే స్కూల్ నందు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు ఎంపీడీవో వంశీధర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు విజేతలుగా నిలవాలని దృఢ సంకల్పంతో శ్రీకారం చుట్టిన క్రీడారంగాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని సెవెంత్ డే పాఠశాలలో రుబ్బనే కట్ చేసి క్రీడలు ప్రారంభించామని చెప్పారు. క్రీడలో మానసిక ఉల్లాసానికి, ఎంతో దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పావని సరోజా, ఎంపీ ఓ సంగీత, పంచాయతీ సెక్రెటరీ ఎస్.కె కాశీం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్ బరిలో చివరి రోజు 119 నామినేషన్లు మొత్తం 149 నామినేషన్లు

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఆయేషా

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ రెండో విడత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మొదటిరోజు 4 నామినేషన్ లు , రెండవ రోజు 26 నామినేషన్లు, మూడవరోజు 119 నామినేషన్లు రావడం జరిగిందని మొత్తం 149 నామినేషన్లు రావడం జరిగిందని మున్సిపల్ రిటర్నింగ్ అధికారి టీ. మల్లిఖార్జున్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారంతొ ఎన్నికల నామినేషన్ పక్రియ ముగిసిందన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం రోజున మున్సిపల్ ఎన్నికల జిల్లా జనరల్ అబ్జర్వార్ అయేషా మస్రత్ ఖానమ్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి ఇద్దరినీ మాత్రమే అనుమతించాలని అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సదానందం సీఐ శ్రీనివాస్ ఎస్ఐలు లక్ష్మారెడ్డి ప్రశాంత్ పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పెళ్లంటే.. ఈ 'మాత్ర'ం హంగామా ఉండాల్సిందే!

జూలూరుపాడు: ఈ చిత్రం చూసి టాబ్లెట్ స్ట్రిప్‌లా ఉంది అనుకుంటే పొరపడినట్లే. త్వరలో పెళ్లి చేసుకోబోయే ఓ జంట అభిరుచి మేరకు రూపొందించిన వివాహ ఆహ్వాన పత్రిక. పెళ్లంటే నూరేళ్ల పంట అని.. మరింత వినూత్నంగా చేసుకోవడానికి నేటితరం యువత ఆసక్తి చూపుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన వరుడు కిన్నెర నవీన్ ఎంబీఏ చదివి మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరుకు చెందిన వధువు శిరీష ఎం ఫార్మసీ అభ్యసించి ఓ సంస్థలో ఫార్మసిస్టుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి ఫిబ్రవరి 4న వివాహం జరగనుంది. వరుడు తనకు కాబోయే భాగస్వామిని ఆశ్చర్యపర్చాలని వినూత్నంగా పెళ్లికార్డు తయారు చేయించారు. ఇద్దరి వృత్తికి దగ్గరగా ఉండే టాబ్లెట్ స్ట్రిప్ నమూనాపై పెళ్లి వివరాలు ముద్రించారు. దాన్ని సామాజిక మాధ్యమాల్లో స్నేహితులతో పంచుకోవడంతో వైరల్‌గా మారింది. అచ్చం టాబ్లెట్ స్ట్రిప్‌పై మాత్రలు, దాని తయారీ వివరాలు, మెడిసిన్, తేదీ వివరాలు ఉన్నట్లే ఆహ్వాన పత్రికలో పెళ్లి వివరాలను పొందుపర్చడం విశేషం.

## నిన్న జరిగిన సంఘటనపై బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె హైమావతి

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో మెనూ పాటించకుండా నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారంటూ గురువారం విద్యార్థులు ధర్నా నిర్వహించిన ఘటనపై స్పందించిన కలెక్టర్, సమస్యకు గల కారణాలను క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. ధర్నాపై విద్యార్థుల ద్వారా విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాన్ని తరచుగా తనిఖీ చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అనంతరం వంటగదిని పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కూరలు నాణ్యతతో ఉండాలని, కామన్ డైట్ మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం తయారు చేయాలని ఆదేశించారు. వసతి గృహం లోపల, బయట పరిశుభ్రత పాటించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థుల స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హాస్టల్ వెల్ఫేర్ అధికారి జి. మల్లేశంకు సూచించారు. విద్యార్థులకు భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారి జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.